## భారీ వర్షాలకు నేలకొరిగిన మర్రి చెట్టు..

**పరిగి ఆగస్టు12 ప్రభాతవార్త**



వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని పరిగికొడంగల్ చౌరస్తా దగ్గర్లో ఉన్న మర్రి చెట్టు భారీ వర్షాల కారణం గా వేర్లతో సహా విరిగి పడిపోయింది. దాదాపు 100 ఏళ్ల నాటి మర్రి చెట్టు అని స్థానికులు తెలిపారు.. మర్రిచెట్టు పక్కనే ఉన్న దుకాణ సముదాయాల పైన చెట్ల కొమ్మలు విరిగిపడినా, ఎలాంటి నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. త్వరితగతిన రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మేడ్చల్, ఆగస్టు 12. ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో లారీ కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేసాని మధు (50) మేడ్చల్ పట్టణంలో నివాసముంటూ కంపెనీలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద 44వ జాతీయ రహదారిపై బైక్ వెళుతుండగా వెనుక నుంచి వచ్చి లారీ డీ కొనడంతో అదే లారీ టైరు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అతని శరీర భాగాలు ముక్కలుముక్కలుగా చెల్లాచెదరు కావడంతో కాడటంతో ఘటన వృదయవిదారకంగా మారింది. అనంతరం పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మేడ్చల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నిన్నటి స్వప్నం... నేడు నిశ్శబ్దం

**- ప్రగతి గతి ఇంతే... నిధులు గల్లంతే**
**- డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపకం అంతేనా**
**- బాగు చేయడానికి తెచ్చిన రూ.7కోట్ల సొమ్ము బకాయిల ఖాతాల్లోకి**
**- మరమ్మతుల పనులకు బ్రేక్**
**- గత సర్కారు వల్లనే ఈ దుస్థితి అంటున్న ఎమ్మెల్యే శంకర్**



నిరుపయోగంగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్లు.

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** నిన్నటి స్వప్నం నేడు నిశ్శబ్దం... నాలుగేళ్ల క్రితం నిలిచిన ఇండ్లు... ఆశల సౌధాలు అసంపూర్ణపు వెలుగులు... పది ఇండ్లు కూడా చేరలేదు గమ్యం... పంపకాలకు సిద్ధంగా ఉన్నా పంచలేక పోయింది గత ప్రభుత్వం... మరమ్మత్తు పనులు చేసి అందజేద్దామనుకొంది నేటి ప్రభుత్వం.. కానీ బకాయిల ఊబిలో నిధులన్నీ చిక్కుకొని నిర్మాణపు ఆశలన్నీ నేడు కుప్పకూలిపోతున్నాయి. కళ్ళ ముందు కదులుతున్న కన్నీటి కథ... డబుల్ బెడ్ రూం ఇళ్ల నిశ్శబ్ద వ్యథ ఇది...

నిర్మాణం పూర్తి చేసుకొని నాలుగేండ్లు... పట్టుమని పది ఇల్లు కూడా గత సర్కారు పంచలేదు... ప్రస్తుత సర్కారు కూడా చేతులెత్తేసినట్లయింది... దీనికి కారణం బాగు చేద్దామని తెచ్చిన 7 కోట్ల నిధులు బకాయిల ఖాతాల్లోకి వెళ్లడమే... దీనితో గత ప్రభుత్వ తీరుపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. అసలు విషయంలోకి వెలితే...

**ఆశల సౌధాలైన ఇండ్లు అసంపూర్ణపు వెలుగులు...**

నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లే లక్ష్యంగా గత కేసీఆర్ ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టింది. కానీ ఆ ఇండ్లు అసంపూర్ణపు వెలుగులతో నిరుపేదలకు అందని దాక్షగా నిలిచిపోయాయి. గత ప్రభుత్వం చేపట్టిన పథకంలో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గానికి 1720 ఇండ్లు మంజూరయ్యాయి. వీటిలో 1300కు పైగా ఇండ్లు పట్టణ శివారులోని ప్రశాంత్ నగర్ కాలనీ శివారులో ఉన్నాయి. 85.68 కోట్ల అంచనాతో 2018లో నిర్మించ తలపెట్టిన ఈ ఇండ్లు 2021 నాటికే పూర్తి చేశారు. అయితే గత ప్రభుత్వం ఈ ఇండ్లను పంచకుండా జాప్యం చేసింది. 2023 ఎన్నికలకు ముందు ఇక్కడికి వచ్చిన మంత్రి కేటీఆర్ నామమాత్రంగా ఓ పదిమందికి మాత్రం ఇంటి పట్టాలు ఇచ్చారు. మిగతావి ఎన్నికల అనంతరం ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత కేసీఆర్ ప్రభుత్వం పోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం రావడం జరిగాయి. కట్ చేస్తే...

**ఇది కొసరు...**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలంటూ డిమాండ్ పెరుగుతూ వస్తుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లా కలెక్టర్‌ను పిలిపించి ఇండ్లను పరిశీలించి తాగునీరు, రహదారులు, పగిలిపోయిన తలుపులు, కిటికీల మరమ్మత్తు నిమిత్తం రూ.7కోట్లు మంజూరు చేయించారు. అయితే తాజాగా తెలిసిన సమాచారం ఏంటంటే గతంలో గుత్తేదా రులకు బాకీ పడ్డ డబ్బులు గత ప్రభుత్వం హ యాంలో చెల్లించకపోవడంతో వచ్చిన నిధులన్నీ బాకీల ఖాతాలోకి వెళ్లిపోయాయి. దీనితో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి కాంగ్రెస్‌కు నెలకొంది.

**అది నిజమే...**

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపకం విషయమై మీడియా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రశ్నించగా... గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్లే నేడు మరమ్మత్తు పనుల నిమిత్తం తీసుకొచ్చిన 7 కోట్ల నిధులు పాత బకాయిల కిందికి వెళ్లిపోయాయి. గత ప్రభుత్వం బిల్లులు సరిగ్గా చెల్లించకపోవడం వల్లనే ఈ సమస్య ఎదురైంది. త్వరలోనే మరిన్ని నిధులు మంజూరు చేసి ఈ ఇండ్లను అందుబాటులోకి తీసుకువస్తాం.

**- వీర్లపల్లి శంకర్, శాసన సభ్యులు, షాద్‌నగర్.**

**-అన్నదాతకు భీమా రైతు బీమా**
**-పథకంలో చేరేందుకు నేడు చివరి తేదీ**
**-ఇప్పటి వరకు చేరింది 15936**
**-నమోదు చేసుకోవాల్సినవారు 4154**
**-రైతుల మృతి కుటుంబాలకు అందిన రూ 3.60 కోట్ల సాయం**




**మాడ్గుల, ఆగస్టు 12, ప్రభాతవార్త:** అకాల మృత్యువు పాలైన రైతుల కుటుంబాలు ఉన్నపళంగా వీధిన పడకుండా చూసేందుకు ప్రభుత్వం రైతు బీమా పథకం అమలు చేస్తోంది. ఈ పథకం కింద అకాలంగా మృతి చెందిన వారికి ఐదేసి లక్షల రూపాయలు అందిస్తున్నది. ఐదేళ్ల క్రితం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నది. 2024 నుంచి ఇప్పటి వరకు 80 మంది రైతులు అకాల మృత్యువు బారినపడగా వారిలో72 మంది రైతుల కుటుంబాలకు 3 కోట్ల 60లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందింది. మరో 8 మంది క్లెయిమ్‌లు ప్రాసెస్‌లో ఉండగా 8మంది డాక్యుమెంట్లు నమోదు చేయాల్సి ఉన్నది. ఈ సంవత్సరం రైతు బీమా పథకంలో చేరేందుకు ఆగస్టు 13వ తేదీ వరకు గడువు ఉన్నట్లు వ్యవసాయశాఖ ప్రకటించింది. ప్రతియేటా ఆగస్టు 14వ తేదీ నుంచి రైతు బీమా సంవత్సరం ప్రారంభం అవుతున్నది. ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతులందరికి ఏడాదిపాటు బీమా సౌకర్యం ఉంటుంది. ప్రతియేటా రైతులు ఈ పథకంలో పేర్లు నమోదు చేసుకునేందుకు వీలుంటుంది. దరఖాస్తు ఇలా..18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన రైతులందరు ఈ పథకంలో చేరేందుకు అర్హులుగా ఉంటారు. రైతులు తమ పేర్ల నమోదు కోసం నిర్దేశించిన దరఖాస్తుపై సంతకం చేసి పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, తను నామినీగా పేర్కొనేవారి ఆధార్ కార్డుల జిరాక్స్ ప్రతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికిగాని, మండల వ్యవసాయ అధికారికిగాని అందజేయాల్సి ఉంటుంది. 59 సంవత్సరాల వయస్సు దాటిన రైతులు బీమా పథకంలో చేరేందుకు అర్హులు కారు. 1967ఆగస్టు 14 నుంచి 2007 ఆగస్టు 14 వరకు జన్మించిన రైతులందరు ఈ సంవత్సరం పథకంలో చేరేందుకు అర్హులు. పుట్టినరోజు నిర్ధారణకు ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారు. జిల్లాలో 25204 మంది పట్టాదారులు ఉన్నా 18 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్నవారు సుమారు15936వేల మంది ఉన్నారు. ఇప్పటి వరకు 21889 మంది రైతులు ఈ పథకంలో నమోదై ఉన్నారు. మరో 4154మంది రైతులు నమోదు చేసుకోవాల్సి ఉన్నది. కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన 4154మంది రైతులు బీమా పథకంలో తమ పేర్లు నమోదు చేసుకోలేదు. 3056 మంది సన్న, చిన్నకారు రైతులు, 219మంది ఐదెకరాలకు మించి భూమి ఉన్న రైతులు రైతు బీమా పథకంలో తమ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉన్నది. వీరందరు ఆగస్టు 13వ తేదీ వరకు రైతుబీమా పథకంలో చేరేందుకు అవకాశం ఉన్నది. వయస్సు నిబంధనే ప్రతిబంధకం అకాల మృత్యువు పాలైన రైతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి భరోసాను కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యం నిబంధనల కారణంగా నీరుగారిపోతున్నది. వయో పరిమితి కారణంగా వేలాదిమంది రైతులు బీమాకు దూరమై కష్టకాలంలో తమ కుటుంబాలకు ఆసరా అందని పరిస్థితి నెలకొందని ఆందోళనకు గురవుతున్నారు. 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్నవారు బీమా పథకంలో చేరేందుకు అర్హులు. దీంతో 60 సంవత్సరాల నుంచి ఆపై వయస్సు ఉన్న రైతులు చనిపోతే వారికి బీమా సొమ్ము అందే అవకాశమే లేకుండా పోతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో 70 ఏళ్ల పైబడ్డవారు కూడా రైతులుగా, వ్యవసాయ కూలీలుగా, ఉపాధిహామీ కూలీలుగా పనిచేస్తున్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి మాత్రమే బీమా అమలు చేస్తుండడంతో జిల్లాలో సుమారు 75 వేల మంది రైతులు ప్రభుత్వ బీమా పథకంలో చేరే అవకాశాన్ని, చనిపోతే కుటుంబాలకు ఆసరా పొందే అవకాశాన్ని కోల్పోతున్నారు. రైతు బంధు పథకంలో అర్హత ఉన్న పట్టాదారుల మంది కాగా వేల మంది పైచిలుకు రైతులకే ఈ పథకంలో చేరేందుకు అర్హత ఉండ డంతో వేల మంది రైతులు విధి వక్రించి అకాల మరణం పాలైతే వారి కుటుంబాలు బీమా సహా యం పొందే అవకాశం లేకుండా పోతున్నది. వ్యవసాయం చేసే ప్రతి వ్యక్తి రైతే అయినందువల్ల వయస్సు నిబంధనను తొలగించి అందరిని బీమా పథకంలో అర్హులుగా ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

## భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### -సెర్ఫ్ సీఈఓ దివ్యదేవరాజన్



వీడియో కాన్ఫరెన్సును తిలకిస్తున్న అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12, ప్రభాతవార్త :** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రత్యేక అధికారి సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో నిరంతర వర్షాల దృష్ట్యా భారీ వర్షాలు వస్తే అత్యవసర సమయాలలో అందరు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో ముందు కెళ్ళాలని అన్నారు. ఓవర్ ఫ్లో అవుతున్న చెరువులు, వాగులలో ప్రజలు వరద ప్రవాహాలు ఎక్కువగా ఉన్న చోట జాగ్రతలు పాటించాలని తెలిపారు. జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో చెరువులు కుంటలు వాగులు పొంగి పొర్లడంతో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. వాగులు వంతెనల వద్ద ప్రమాదం పొంచి ఉన్న వాటి దగ్గరకు వెళ్లనీయకుండా ప్రజలు అప్రమత్తం చేయాలని, ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో గల పాఠశాలల్లో రెసిడెన్సియల్, గురుకుల పాఠశాలల్లో, వసతి గృహాలలో పైకప్పు నుండి వర్షం కారణంగా నీరు వచ్చినట్టయితే అధికారులు గమనించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, పాత బడిన భవనాలు గుర్తించి ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరుగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటూ మురుగునీరు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా పరిసరాల ం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి రోగాలు ప్రబలకుండా వైద్య అధికారులు అందుబాటులో ఉండి అన్ని రకాల మందుల ం అందుబాటులో ఉంచుకొని అంటు వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వైద్య అధికారుల కు ఆదేశించారు. ఆరోగ్యపరంగా వైద్య సిబ్బందిని అందుబాటులో ఉండి మలే రియా వంటి జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ విడియో కాన్ఫరెన్సు హాలు నుండి అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుదీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆర్‌డిఓ సుదీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రేవంతన్నతో మనోహరన్న భేటీ..

### -నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12, ప్రభాతవార్త :**



హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ని తాండూరు ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాండూరు నియోజకవర్గంలోని పలు సమస్యల ం సీఎం దృష్టికి తీసుకువచ్చారు. తాండూరు పట్టణ శివారులో బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు నష్ట పరిహారంగా రూ.25 కోట్లు, కాగ్న నదిలో ఉన్న త్రాగునీటి పైపులైన్ పునరు ద్ధరణ కోసం దాదాపు రూ.50 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి సా నుకూలంగా స్పందించి, త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## నందిగామలో భారీ వర్షం..!

**చెరువులను తలపిస్తున్న రహదారులు**

**మొదల్లగూడ నుండి మంచన్ పాడు వెళ్లే రహదారి రాకపోకలు బంద్**

**నందిగామ ఆగస్టు 12 ప్రభాతవార్త**

నందిగామ మండలంలోసోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి రహదారు లు జల మాయమై చెరువులను తలపించాయి. భారీ వర్షానికి మొదల్లగూడ నుండి మంచంపాడు చేగూరు వెళ్లే వాహనదారుల రాకపోకలు నిలిచిపోయాయి. అంతర్జాతీయ సింబాసిస్ విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాలన్నీ వర్షపు నీటితో జలమయమయ్యాయి. సింబాసిస్ విశ్వవిద్యాలయం నిర్వాహకులు కల్వర్టుకు అడ్డంగా ప్రహరీ నిర్మించడంతో నీటి ఉధృతి ఎక్కువై ఇబ్బందులకు తావిస్తుందని మజీద్ మామిడిపల్లి కాంగ్రెస్ నా యకుడు చీకుర్తి సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో నామమా త్రంగా వంతెన నిర్మించారని, వంతెన సక్రమంగా నిర్మించకపోవడంతో గతంలో మాదిరిగానే సమస్యలు పునరావృతం అవుతున్నాయని చెప్పా రు. వర్షపు ప్రవాహం దాటికి వంతెన పై నుండి వర్షపు నీరు ప్రవహిం చడంతో వాహనదారులు, బాట సారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకున్నారు. ప్రజల, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రాణాపాయం జరగకుండా వంతెనను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రావల్‌కోల్‌లో బిజెపి నాయకుల తిరంగా ర్యాలీ



రావల్‌కోల్ గ్రామంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో నాయకులు, విద్యార్థులు

**మేడ్చల్, ఆగస్టు 12. ప్రభాతవార్త :** హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగాఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో బీజేపీ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో విద్యార్థులతో కలిసి 75 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ జరిపారు. కార్యక్రమ అనంతరం పలువురు మాట్లాడుతూ దేశ ప్రజలందరూ ఐక్యంగా ఉన్నపుడే దేశం అభివృద్ధి చెందుతుందని, పహల్గమ్ దాడి తరువాత ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రత్యర్థి స్థావరాలను ముట్టిబెట్టిన తరువాత దేశ ప్రజల ఐక్యత అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రం రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్, మేడ్చల్ మండల మాజీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షుడు ఎక్కల దేవి శ్రీశైలం యాదవ్, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, దేవేందర్ రెడ్డి, కంచుగంట మహేష్, ఉష గారి బాబు, హరిబాబు రెడ్డి, పుష్ప మల్లారెడ్డి, బిక్షపతి, కొరుపతి రమేష్ ముదిరాజ్, ఎ కృష్ణ, ఆంజనేయులు కురుమ, చుక్క బాబు, గోపాని ప్రభాకర్, బిక్షపతి ముదిరాజ్, శ్రీరాములు యాదవ్, నరేందర్ రెడ్డి, ప్రభుదాస్ గౌడ్, యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న మూడు రోజులు భారీ వర్షాలు

### -జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రానున్న మూడు రోజులలో భారీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా జిల్లా ప్రజలను సంబంధిత శాఖల అధికారులు భారీ వర్షాలతో ఇబ్బందులు పడకుండా అప్రమత్తం చేయాలని సూచించారు. భారీ వర్షాలకు సంబంధించి జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు వర్షాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే కంట్రోల్‌రూమ్ నెంబరు 9492409781ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మనుచౌదరి సూచించారు.

## ఆలయాల అభివృద్ధిపై అధికారులతో

# సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**కొడంగల్, అగస్టు 12ప్రభాతవార్త**



ఆలయాల అభివృద్ధిపై అధికారుల సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

కొడంగల్ నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధిపై అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రసిద్ది గాంచిన శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయం, దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గిలోని శివాలయం, వేణుగోపాలస్వామి ఆలయాలను సమూలంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించచారు. ఆరు ఎకరాల విస్తీర్ణంలో తిరుమల తిరుపతి తరహాలో కొడంగల్‌లోని చారిత్రక శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనలను సీఎం అమోదించారు. ఆలయ అభివృద్ధికి సంభందించిన డిజైన్లను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ప్రాకార మండపం, మాడవీధులు, భూ వరహస్వామి దేవాలయం, గర్భగుడి, మహామండపం డిజైన్‌లను అధికారులు సీఎం రేవంత్‌రెడ్డికి చూపించారు. దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధికి సంభందించిన డిజైన్‌లను సీఎం పరిశీలించారు. డిజైన్‌లపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. రాతికట్టడాలతో ఆలయాలను అద్భుతంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శులు శేషాద్రి, శ్రీనివాస రాజు, కార్యదర్శి మాణిక్‌రాజ్, దేవాదాయ శాఖ కమీషనర్ వెంకట్రావ్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటి ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



కోట్‌పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ప్రోగ్రామ్ అధికారి పవిత్ర,

**కోట్‌పల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త;**

కోట్‌పల్లి మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నాడు ఆరోగ్య మహిళ కార్యక్రమం సక్రమంగా నిర్వహిస్తున్నారా అని జిల్లా ప్రోగ్రామ్ అధికారి పవిత్ర మంగళవారం నాడు కోట్‌పల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి గర్భిణీలకు అందుతున్న సేవలు, సాధారణ డెలవరీలు, శాస్త్ర చికిత్సలు, మెరుగైన చికిత్సల కోసం వైద్యులు సిఫార్సు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి మంగళవారం నాడు నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా 16, సంవత్సరాలు వయస్సు నుంచి 80, సంవత్సరాలు వయస్సు కలిగిన ప్రతి మహిళ అన్ని రకంలో రక్త పరీక్షలు, స్కీనింగ్ పరీక్షలతో పాటు అన్ని పరీక్షలు చేసుకోవాలన్నారు. మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే వారి ఆర్థిక సాధికారత సాధ్యమవుతుందన్నారు. ఇందుకోసం ప్రతి మహిళా ఆరోగ్య మహిళా కార్యక్రమంలో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మహిళలకు నిర్వహించే రోగా నిర్ధారణ పరీక్షలో ఏమన్నా జబ్బులు ఉన్నట్లుయితే ఇల్లా స్థాయిలో ఉన్న ఆసుపత్రిలో వైద్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండి రోగాల బారిన పడకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రభుత్వం ప్రతి మంగళవారం నాడు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రతి మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆసుపత్రిలో ఇంకేమన్నా సమస్యలు ఉన్నాయా అని స్థానిక వైద్యాధికారిని అడగా వాటర్ ప్రాబ్లమ్ ఉందని వాటిని రిపేర్ చేయాలని అమె సూచించారు. వాటర్ సమస్యలపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసేకేళ్తామని అమె పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఎన్‌సిడి ప్రోగ్రామ్ అధికారి నిరోష, మండల వైద్యాధికారి మేఘన, డాక్టర్ భిభిజానీ, ఏఎన్‌యం, వైద్య సిబ్బంది ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు,

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి

**ధారూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగసమందర్, ధారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, వార్డులు, రిజిస్టర్ పరిసరాలు పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏమైనా సమస్యలున్న మందులు ఏమైనా ఇండెంట్ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి చెప్పారు. ధారూర్ ,నాగసమందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు దత్తత తీసుకున్నట్లు చెప్పారు. నెలలో రెండుసార్లు తనిఖీలు చేస్తానని ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆయనతోపాటు తహసిల్దార్ సాజిదా బేగం, ధారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శాంతి, ప్రీతమ్, పీహెచ్సీ సిబ్బంది తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న సిఐ శ్రీనివాస్

## ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్

**కోహెడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావివ్వకుండా ఏకాగ్రతతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం సీపీ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్‌టచ్ బాడ్‌టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, నూతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలన్నారు. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలన్నారు. ప్రేమ, పెళ్లి అంటూ ఆకర్షణకులోనై జీవితాలను నాశనం చేసుకొవద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ అభిలాష్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ యాదగిరి, ఆధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం, కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్టాండ్‌లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు


రామాయంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రామాయంపేట ఆర్టీసీ బస్టాండ్లో మంగళవారం బాంబు స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రత్యేక బాంబు స్క్వాడ్ బృందం, డాగ్ స్క్వాడ్తో కలిసి తనిఖీలు చేపట్టారు. ప్రజల్లో అభద్రత భావం పోగొట్టడం కోసం ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కొరతతో రైతుల ఇబ్బందులు

### రైతుబంధు సమితి మాజీ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్


మాట్లాడుతున్న దేవీ రవీందర్

**కొండపాక, ఆగస్టు 12, ప్రభాతవార్త :** యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ అన్నారు. మంగళవారం కుకునూరుపల్లిలో మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్‌చారి, వేణుతో కలిసి ఆయన మాట్లాడుతూ ముందు చూపులేని సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయంతో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. యూరియా కోసం రైతులు చెప్పులు లైన్‌లో పెట్టి రోజుల తరబడి ఎదురుచూసిన దొరకడం లేదని మండిపడ్డారు. ఒకవైపు కోరమాండల్ విపరీతమైన ధరలు పెంచి, యూరియా కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్‌లో అమ్ముకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి రైతులకు రైతుబంధు ఇవ్వక, బీమా చెల్లించక ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతుందన్నారు. కెసిఆర్ పదేళ్ల కాలంలో ఎప్పుడూ యూరియా కొరత రాలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరతను నివారించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

## యాంటీ ర్యాగింగ్ డే వారోత్సవాలు



మాట్లాడుతున్న సిఐ విద్యాసాగర్

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మిట్టపల్లిలోని సురభి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఈనెల 18 వరకు నిర్వహించే యాంటీ ర్యాగింగ్ డే వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ విద్యాసాగర్, మహిళా పోలీసు స్టేషన్ సీఐ దుర్గ ర్యాగింగ్ చట్టాలు, క్రిమినల్ కేసులపై అవగాహన కల్పించారు. ర్యాగింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రఫీ, ప్రిన్సిపల్ డాక్టర్ రమణకుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎం.వి.శైలజ, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామ్‌రావు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బతాయి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల సమరానికి సిద్దం కావాలి

### టిపిసిసి ప్రొఫెషనల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌రెడ్డి

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ త్వరలో జరిగే స్థానిక సంస్థల సమరానికి సిద్దం కావాలని టిపిసిసి ప్రొఫెషనల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రావణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్, బిజెపి ఒకే గూటి పక్షులని.. ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, డీసీసీ ఓబిసి సెల్ చైర్మన్, జిల్లా ఆర్‌టిఏ సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చొప్పదండి చంద్రశేఖర్, జి.శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకుల వంగరి నాగరాజు, సదాశివరెడ్డి, లడ్డు, సాయి, మల్లేశం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


శ్రావణ్‌కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం

# ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పరిశ్రమలలో ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలోని హై రిస్క్ కార్మాగారాలలో భద్రతా ప్రమాణాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై పరిశ్రమలు, కార్మిక శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇటీవల జరిగిన సిగాచి పరిశ్రమ విషాదం తర్వాత పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో సిగాచి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని క్లస్టర్లలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక బృందాలను 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలన్నారు జిల్లాలోని పరిశ్రమలు అన్నిరకాల భద్రతా ప్రమాణాలు అమలు చేసే విధంగా ఆయా శాఖల అధికారులు రాజీపడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భద్రతా తనిఖీ ఒక వేధింపు చర్యలా కాకుండా కార్మికుల భవిష్యత్తు పరిశ్రమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన కార్యక్రమంలో చూడాలని అధికారులకు సూచించారు యజమాన్యాలు అనవసరంగా వేధించవద్దని కలెక్టర్ సూచించారు. చిన్నచిన్న పెట్టుబడులతో అంతర్నిర్మిత భద్రతా వ్యవస్థలను అభివృద్ధి చేస్తే ప్రామాణాస్తం తగ్గించవచ్చని ఆమె అన్నారు. అన్ని పరిశ్రమలలో పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత ఉపశమన వాల్వులు రియాక్టర్లకు పగిలిపోయే డిస్క్ వంటి లోపాలను వెంటనే సరి చేయాలని యజమాన్యాలను ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీలు వెంటనే షెడ్యూలు ప్రకారం తనిఖీలు ప్రారంభించి రెండు నెలలు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని అన్ని పరిశ్రమలలో సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ పరతోష్ పంకజ్ పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు పరిశ్రమల భద్రతలో సిసిటీవీ కీలకమైన ప్రతి ముఖ్యమైన ప్రదేశంలో సక్రమంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కె.గౌరీశంకర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తెలంగాణ ఫ్యాక్టరీల డైరెక్టర్, వై.మోహన్‌బాబు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తుల్జానాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిద్దాం

**కొండపాక, ఆగస్టు 12, ప్రభాతవార్త :** సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి 73వ జయంతి వేడుకలను రవీంద్రనగర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ ఉద్యమాల నుండి ఎదిన వ్యక్తి అన్నారు. విద్యార్థి దశ నుండే ఎన్నో బడుదొడుకులను ఎదుర్కొంటు సిపిఎం జాతీయ స్థాయి కార్యదర్శిగా ఎదిగి రాటుదేలిన వ్యక్తి అన్నారు. అయన ఆశయాల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మతోన్మాదాన్ని ఎదురించడంలో పార్టీ కార్యదర్శిగా ఉన్న రోజుల్లోనే అనేక సూచనలు చేస్తూ పార్టీని ముందుకు నడిపించారని కొనియాడారు. సీతారాం ఏచూరి అశయాలను ముందకు తీసుకుపోదామని కోరారు. కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు ప్రభాకర్, నర్సింలు, నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోండి: డిఇవో



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

**గుమ్మడిదల ఆగస్టు 12 ప్రభాతవార్త :** మండలంలోని 17 ప్రభుత్వ పాఠశాలలకు న్యూలాండ్ కంపెనీ వారి సౌజన్యంతో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ద్వారా స్పోర్ట్స్ సామాగ్రిని అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దోమడుగు వార్డులలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డిజిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేటు పరిశ్రమ ట్రస్టువారు వసతులను సమకూరుస్తే పేద విద్యార్థులు చదువుకోవడానికి అనుకూలంగా ఉంటుందని భావితరాలను తీర్చే విధంగా సహకరించిన వారు అవుతారని నేటి బాలలు రేపటి దేశ పౌరులని అన్నారు ప్రతి ఒక్క పరిశ్రమ వారు ఆయా ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని కావలసిన మౌలిక వసతులు సమకూరుస్తే విద్యకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి రాంబాబు గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ్ న్యూ లాండ్ కంపెనీ ప్రతినిధులు, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు ,మాజీ ప్రజా ప్రతినిధులు ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

**అల్లాదుర్గం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం 9వ వార్షికోత్సవ ఉత్సవ కార్యక్రమాలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం స్వామివారికి అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందచేశారు. పూజా కార్యక్రమాలకు గ్రామ భక్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వాహనాన్ని చుట్టుముట్టిన కాంగ్రెస్ శ్రేణులు

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిపై

## కాంగ్రెస్ శ్రేణుల దాడికి యత్నం

**పెద్దశంకరంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం సాయంత్రం ఒకసారిగా వాహనం పైకి దూసుకెళ్లి దాడికి యత్నించారు. సోషల్ మీడియాలలో వచ్చిన కథనాలు ఇరు పార్టీల మధ్య అగ్గిరాజేసింది. పెద్ద శంకరంపేటలోని పలు వాట్సప్ గ్రూపులలో బిఆర్ఎస్.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు చేసుకున్నారు.. ఈ క్రమంలో పెద్ద శంకరంపేటలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఇంటి ముందు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అదే సమయంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పెద్ద శంకరంపేటమాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ తో కలిసి జంగం శ్రీనివాస్ ఇంటికి రావడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వాహనంపై దూసుకెళ్లి దాడికి యత్నంచారు.. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలను అక్కడి నుండి చదరగొట్టారు.. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అక్కడికి చేరుకొని ఇరువర్గాలను పోలీస్ స్టేషన్కు తరలించారు..

**వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లపై కఠిన చర్యలు : అల్లాదుర్గం సిఐ**

సోషల్ మీడియాలలో వాట్సప్ గ్రూపులలో ఎవరైనా వ్యక్తిగత దూషణలకు పాల్పడితే ఆ గ్రూపు అడ్మిన్పై కఠిన చర్యలు తప్పవని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి హెచ్చరించారు. గ్రూపులలో వ్యక్తిగత దూషణలు పోస్టులు వస్తే గ్రూప్ అడ్మిన్ వెంటనే వాటిని తొలగించాలని సూచించారు.

### పేదలకు వరం సిఎం సహాయనిధి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిందని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకుడు రాజ్ కుమార్ గౌడ్ అన్నారు. మండల పరిధి సూరారం గ్రామానికి చెందిన బాలరాజు, గంగమ్మ, లక్ష్మీలు వివిధ కారణాల రీత్యా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. వారికి 88వేల రుపాయల చెక్కుల మంజూరు కాగా మంగళవారం లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే రోహిత్‌రావు తన వద్దకు వచ్చిన ధరఖాస్తులను వెంటనే సీఎం సహాయనిధికి పంపిస్తూ, లబ్దిదారులకు ఇబ్బందుల లేకుండా చెక్కులు త్వరగా మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రావుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముదిరాజ్ సభకు వెళ్లిన సంఘం నాయకులు

**హత్నూర ఆగస్టు 12, ప్రభాతవార్త :** మంగళవారం హైదరాబాదులో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి హత్నూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు హత్నూర మండలం నుంచి హైదరాబాద్కు బయలుదేరి వెళ్లారు. మండలంలోని దౌల్తాబాద్ చౌరస్తా నుంచి మీరు ఉమ్మడిగా వాహనాలలో హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లారు.



సమావేశానికి బయలుదేరుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

# ఆదివాసీల హక్కులను హరిస్తే చట్టరీత్యా శిక్షలు

### జూనియర్ సివిల్ జడ్జ్, న్యాయమూర్తి హేమలత



మాట్లాడుతున్న హేమలత

**నర్సాపూర్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఆదివాసీల హక్కులను హరిస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని జూనియర్ సివిల్‌జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయమూర్తి ఎం.హెమలత పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని గిరిజన గురుకులకళాశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం పురస్కరించుకొని ఆదివాసీల పరిరక్షణ చట్టాలను విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించుటకు ఈ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయమూర్తి ఎం.హెమలత హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు గిరిజన చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు, ఆదివాసీల హక్కులను హరిస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని, ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాన్ని జీవనశైలిని పరిరక్షించుకుంటూ నేటి సమాజంలో అన్నిరంగాలలో ముందడుగులో ఉండడం కోసం భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను సంపూర్ణంగా పొందుతూ ఆదివాసీల పురోగతికి కంకణబద్దులు కావాలన్నారు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతూ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలన్నారు, మనిషి సాధించలేనిది ఏమీ లేదని అంకితభావంతో పట్టుదలతో శ్రమిస్తే అనేక విజయాలు సాధించి, సమాజంలో గొప్ప స్ఫూర్తిని ఇవ్వగలమన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో ఆదివాసీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారి జీవన స్థితిగతులకు అవరోధం కల్పించిన, ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారన్నారు, గ్రామీణ ప్రాంత నిరుపేద పేద వర్గానికి చెందిన ప్రజలు చట్టపరమైన న్యాయ సహాయం అవసరం ఉన్నచో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, నర్సాపూర్ ను ఆశ్రయించవచ్చన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలాజీ, న్యాయవాదులు రాజునాయక్, సాయి కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్‌లో అసమ్మతి సెగలు!

**హత్నూర ఆగస్టు 12, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పార్టీలో అసమ్మతి సెగలు మొదలయ్యాయి. పార్టీ నూతన అధ్యక్షుడి నియామకం పట్ల అసంతృప్తిగా ఉన్న కొందరు నేతలు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన వారికే ప్రాధాన్యత దక్కుతుందని, పాత వారికి తగినంత ప్రాధాన్యత లభించడం లేదంటూ, అసంతృప్తిగా ఉన్న కొందరు నేతలు సోమవారం మండలంలోని ఒక గ్రామంలో రహస్య సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఈ రహస్య సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు భవిష్యత్తు కార్యచరణ గురించి మాట్లాడి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. మండలంలోని పార్టీ సమస్యల గురించి స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించటం లేదంటూ వారు మదనపడుతున్నట్టు తెలిసింది. ఈనెల 2న హత్నూరాలో జరిగిన రేషన్ కార్డులు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి మ చెక్కుల పంపిణీ సందర్భంగా జరిగిన ఘటనకు సంబంధించి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి నిర్వ హించిన విలేకరుల సమావేశానికి కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికే సమాచా రం ఇచ్చి, మిగతావారికి సమాచారం ఇవ్వకపోవడం ఉన్న అసంతృప్తికి మరింత ఆజ్యం పోసినట్లు అయిందని వారు భావిస్తున్నారు. సోమవారం బిఆర్ఎస్ అసంతృప్తి నాయకుల రహస్య సమావేశం నిర్ణయాలు మండల పార్టీలో ఎటువైపు దారితీస్తాయో వేచి చూడాల్సి ఉంది.

### నేటితో రైతు బీమా దరఖాస్తు గడువు ముగింపు

**కోహెడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మండలపరిధిలోని తంగళ్లపల్లి రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ ఆధ్వర్యంలో రైతుబీమాదరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీలోపు రైతు బీమా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. 2025 జూన్ నాటికి పట్టాదార్ పాస్ పుస్తకం వచ్చి 18 నుంచి 59 ఏళ్లలోపు వయస్సు గల రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు బీమా నామినేషన్ ఫామ్, పట్టాదార్ పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జత చేసి ఇవ్వాలన్నారు. రైతు బీమాకు నమోదు చేసుకున్న రైతు ఏ కారణం చేతనైనా మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు.

### రైతు బీమా దరఖాస్తుకు నేడు చివరి రోజు : ఎడిఎ

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 13వ తేదీ బుధవారం చివరి రోజు అని గజ్వేల్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్.బాబునాయక్ తెలిపారు. మంగళవారం గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలోని రైతు వేదికలో రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జూన్ 5వ తేదీ లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన (ఆధార్ కార్డులో 18 నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న) రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే రైతులు దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్సులను సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారులకు అందజేయాలన్నారు.

### విద్యార్థులకు క్రీడాదుస్తులు పంపిణీ

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ జడ్పీటిసి తుపాకుల బాల్‌రంగం అన్నారు. మంగళవారం అర్బన్ మండల పరిధిలోని పొన్నాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ వార్డు సభ్యులు సృజన సంపత్ యాదవ్ సహకారంతో రూ.25 వేల విలువ చేసే క్రీడ దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలన్నారు. టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు గోల్డ్‌మెడల్ అందిస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ తన్నీరు రేణుక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సంపత్ యాదవ్, హెచ్‌ఎంలు అంజిలి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, ప్రభావతి, సునంద, రాజయ్య, రామచంద్రం, రవి, కనకయ్య, వివిధ కుల సంఘాల పెద్దలు లక్ష్మణ, శ్రీనివాస్, మురళి, రాములు, సలీం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపిఎం కిరణ్‌కుమార్

### స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై శిక్షణ

**వర్గల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై మంగళవారం వర్గల్ మండల ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం కిరణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ దివ్య దేవరాజన్ ఆదేశాల మేరకు డిఆర్‌డిఓ సూచనతో శిక్షణ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమంలో భాగంగా సంఘాలలో లేని మహిళలను 18 నుండి 60 సంవత్సరాల వరకు గల బాలికలను, వృద్ధ మహిళలు, 60 సంవత్సరాలు పైబడిన వారిని వృద్ధ సంఘాలుగా చేయడం, విభిన్న ప్రతిభావంతులను, దివ్యాంగులను సంఘంలో చేర్పించడంగురించి గ్రామ సంఘాల సభ్యులకు, అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ హరిత, వివోఏలు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు సత్యనారాయణ, నర్సింలు, రమేష్, సాయిలు, పద్మలత, అకౌంటెంట్ లత, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు తాళ్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

**రాయపోల్, ఆగస్టు 12 ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా ఎదగడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని డిపిఎం ప్రకాష్, రాయపోల్ ఎస్ఐ మానసలు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో గ్రామ లీడర్లకు మరియు పిఓఏలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిపిఎం ప్రకాష్ రాయపోల్ ఎస్ఐ మానస లు పాల్గొన్నారు ఈ సందర్భంగా డిపిఎం ప్రకాష్ మాట్లాడుతూ..సంఘంలో లేని మహిళలను సంఘంలో చేర్పించాలని అదే విధంగా దివ్యాంగుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందిర మహిళ శక్తిమిషన్ 2025లో భాగంగా ఇక కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల ద్వారా కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని అన్నారు. ఆనంతరం రాయపోల్ ఎస్ఐ మానస మాట్లాడుతూ..మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది మహిళలు ఎంతగానో అభివృద్ధి సాధిస్తున్నారని ఆమె అన్నారు. మహిళలపై అత్యాచారాలు లాంటి సంఘటనలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 100 కు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి, సీసీలు కిష్టయ్య, రాజేశ్వరావు, ప్రవీణ్ తదితరుతు పాల్గొన్నారు.

### నేడు జెఎన్‌టియులో 'ఓరియంటేషన్'

**చౌటకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టీయూహెచ్ లో 2025-26 విద్యాసంవత్సరానికి చెందిన బిటెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఈ నెల 13న ఉదయం 11.30 గంటలకు కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బడుగు, జేఎన్టీయూహెచ్ రెక్టర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి గౌరవ అతిథులుగా హాజరవుతున్నారు. కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులను స్వాగతించి విద్యా ప్రమాణానికి పాటించాల్సిన మార్గదర్శకత్వంపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమా నికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని జయవంతం చేయాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు.

### చెరువులోకి దిగి విద్యుత్ సరఫరాను పునరుద్దరించిన లైన్‌మెన్

**కోహెడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బత్తులవానిపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా చేయాల్సిన 11 కెవి కరెంట్ వైర్ సోమవారం రాత్రి కురిసిన వర్షానికి తెగిపడింది. దీంతో గ్రామస్తులు విషయాన్ని గ్రామ లైన్‌మెన్ హైముద్దీన్‌కు సమాచారం అందించారు. దీంతో లైన్‌మెన్ సాహసంతో చెరువులోకి దిగి విద్యుత్ స్తంభానికి వైర్లు అతికించి విద్యుత్ సరఫరాను పున రుద్దరించారు.

## 14,15న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు



నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం

**పెద్దేముల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని పెద్దేముల్ అనుబంధ గ్రామమైన పెద్దేముల్ తాండాలో ఈనెల 14, 15న శ్రీ ఆంజనేయస్వామివిగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలను నిర్వహించనున్నట్లు పీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పిటిసి ధారాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేది గురువారంశ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన, నగగ్రహ ప్రతిష్టాపన, 15వ తేది శుక్రవారం ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలరోజుల్లో మధ్యాహ్నం 1-00 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు

## కనీస సౌకర్యాలు లేని మర్పల్లి సంత

### చినుకు పడితే చిత్తడే



బురద మయంగా మారిన సంత

**మర్పల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో కొనుగోలు దారులు వినియోగదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. సంత బస్టాండ్ ఆవరణలో నిర్వహించడంతో కొద్ది పాటి వర్షంపడ్డ చాలు బురదమయంగా మారుతుంది. దానితో కూరగాయలు బట్టలు, పలు చిరు వ్యాపారులు బురదలోనే వ్యపారాలు సాగించగా, కొనుగోలు దారులు బురదలోనే తిరుగుతు కొగోలు చేయవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా సంతలో మూత్రశాలలు, తాగునీటి సౌకర్యాలు లేకపోవడంతో సంతకు వచ్చిన ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. సంతను సిసి రోడ్డుపైకి మార్చి కనీస సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## విదార్థులు సోదరభావంతో మెలగాలి



విద్యార్థులకు రాఖీ కడుతున్న విద్యార్థినీలు

**నవాబుపేట ఆగస్టు 12,ప్రభాతవార్త :** విద్యార్థులు సోదర భావంతో మెలగాలని బిఆర్ఎస్వి నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులతో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సేధరభావంతో వ్యవహరించిన వారికి స్నేహితులు అధికంగా ఉంటారని చెప్పారు. విద్యార్థి దశ విలెవైనదని ఏలాంటి చెడు అలవాట్లకు తోనుకాకుండా విద్యపైనే మనుసు పెట్టి చదవాలని సూచించారు. నేటి పరిచయం జీవితరకాలం నివబెట్టుకోవాలని అన్నారు. ఉన్నత లక్ష్యంతో చదవాలని ఎన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. జీవితానికి ఇంటర్ చదువు మార్గనిర్దేశం చేస్తుందని వారాన్నరు. ఈ నేపథ్యంలో ఇంటర్ విద్యార్థులు చదువురే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు గణపురం శాందకుమార్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కావలి రాజు, మండల రైతు సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ మల్లేశం, మైనారిటీ సంఘం అధ్యక్షుడు ఫిర్దోస్ఖాన్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు అనీల్కుమార్, కేసిఆర్ సేవాదళ్ అధ్యక్షుడు ఫత్తేపూరం మానిక్రెడ్డి, సోషల్ మిడియా ప్రధాన కార్యదర్శి కె కుమార్, నాయకులు శాబాజ్, శివప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



పోలీస్ అదుపులో బిజెపి నాయకులు

**మర్పల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త :** జూబ్లీహిల్ కార్యక్రమానికి బయలుదేరిన మండల బిజెపి నాయకులను మర్పల్లి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తమను అరెస్టు చేయడం సరైందికాదనిబిజెపి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో హిందూ గుడులపై దాడులు చేయడం విగ్రహాలనుధ్వంసంచేయడం, ఇలాంటి వాటిపై ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగయ్య, లక్ష్మణ్, శ్రీధర్రెడ్డి, మధుకర్, శ్రీకాంత్, గోపాల్, చంద్రశేకర్లు పాల్గోన్నారు.

## నారేగూడలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం

### శిల ఫలకాన్ని ఆవిష్కరించిన బట్టి విక్రమార్క



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి

**నవాబుపేట ఆగస్టు 12,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నారేగూడ రెవేన్యూపరిధిలో 33,11 కేవి విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన శిలా ఫలకాన్ని మంగళవారం మొయినాబాద్లో ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ నిర్మాణంతో నారేగూడ, గంగ్యాడ, పూలపల్లి, తదితర గ్రామాలను నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా అందనున్నది. ఇనాళ్ళు విద్యుత్ సమస్యను అనుభవించిన ప్రజలకు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో సమస్య తీరనుందని భావిస్తున్నారు. అందుకు గాను వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. నిర్మాణం త్వరగతిన పూర్తి చేయించాలని వారు కోరారు.

# పేదవాడికి రేషన్ కార్డు వరం : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



రేషన్ కార్డు కోసం జారీ చేసిన ప్రక్రియ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే స్థానిక నాయకులు

**యాచారం, ఆగస్టు12, ప్రభాతవార్త**

సంక్షేమ పథకాలన్నీ రేషన్ కార్డులు కలిగిన వారికి అందుతాయని హార్హులైనా వారందరికీ లబ్దిచేకూరుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని మాల్ కేంద్రంలోని నూతన సహకార సంఘం బ్యాంక్, సహాకార సంఘం గోడౌన్ లను ప్రారంభించారు. అనంతరం యాచారం మండల కేంద్రం లోని సామాజిక ఆసుపత్రిని ఎమ్మెల్యే అధికారులతో కలిసి పునర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య అధికారులతో కలిసి ఆస్పత్రిలో పర్యటించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక వైద్యశాల పునర్ ప్రారంభాన్ని స్వాగతిస్తున్నామని మరింత అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పేద వారికి నాణ్యమైన మందులు పంపిణీ చేయాలని, పేదలకు ఖరీదైన ఉచితంగా వైద్యం అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. నంది వనపర్తి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల పునర్ నిర్మాణం పనులు విషయం అడిగి తెలుసుకున్నారు. పనిలో నాణ్యత పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మండల కేంద్రము లోని సాయి శరణం గార్డెన్లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు నేడు అర్హులైన వారందరికీ అందించినట్లు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలన్నీ రేషన్ కార్డు ద్వారానే లబ్ధి జరుగుతుందని, గ్రామపంచాయతీ కార్యదర్శులు అందర్నీ సమావేశం స్టేజి వద్దకు పిలిపించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిపల్లి నానక్ నగర్ గ్రామాలలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీల శంకుస్థాపనలు చేపట్టారు. సుమారు ఆన్ని గ్రామాలలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు ఏర్పాటు చేసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. రెవెన్యూ శాఖలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులు నేటికీ పరిష్కారం కావడం లేదని ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని విలేకరులు అడగగా తమ దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఉపేక్షించేది లేదని తెలిపారు. సోమవారం మేడిపల్లి గ్రామంలో ట్రాక్టర్ కిందపడి గాయాల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన బాలిక కుటుంబాన్ని ఎమ్మెల్యే పరమార్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుర్నాథ్ రెడ్డి, డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, మంకాల దాసు, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.యన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొడవ కంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు దూస రమేష్, చిర్ర శేఖర్, మాజీ ఎంపిటీసీలు అరవింద్ నాయక్, లక్ష్మీపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృత సాగర్, మూడెడ్ల వెంకటరెడ్డి, వరికుప్పల తిరుమలేష్, ఉప్పల భాస్కర్, ఆంగోతు వెంకటేష్, వరికుప్పల సుధాకర్, నర్రె శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

**చేవెళ్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త :**

గత వందేళ్ళుగా పీడిత జనపక్షాన కలబడి, నిలబడి పేదల ఆకలితీర్చేందుకు, కోట్లాడి, పేదల సంక్షేమానికై పోరాటాల్లో ఎరుపెక్కి వందేళ్ళ పూర్తిచేసుకుంటుండగా ఈ మహా వృక్షం సిపిఐ పార్టీ భారత కమ్యూనిస్టుపార్టీ తెలంగాణ రాష్ట్ర మహసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె, రామస్వామి పిలుపునిచ్చారు, మంగళావారం మొయినాబాద్ మున్సిపాలిటిలో మహసభల గోడపత్రికను విడుదల చేయడానికి ముఖ్య అతిధిగా కె. రామస్వామి హజరయ్యారు, ఈ సందర్బంగా ఆయన పార్టీ శ్రేనులతో మాట్లాడుతూ దేశంలో 100 సంవత్సరాల వసంతాలను పూర్తిచేసుకుంటున్న సందర్బంగా వారోత్సవాలు చేసుకుంటున్న పార్టీ, సిపిఐపార్టీ అంటేనే పీడిత ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కార్మికుల కోసం కర్షకుల కోసం, వారి హక్కుల సాధించడం కోసం, ఏర్పడిన ఎర్రజెండా పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సేవకై పోరాడి ఎర్రుపెక్కిన పార్టీ అని, దున్నేవాడిదే భూమి అనే నినాదంతో ఎంతో మంది భూమిలేని పేద రైతులకు వేలాది ఎకరాల భూమిని పంచిన ఘనత ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు, 19వ తేది నుండి 22వ తేది వరకు మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్ గాజుల రామారం ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ నాల్గవ మహాసభలలో పార్టీ భవిష్యత్తు కార్యచరణ ఇండ్లు లేని నిరుపేదల కోసం భూ పోరాటాలు ఇండ్ల పట్టాల కోసం కార్యాచరణ రూపొందిస్తారని కర్మికుల హక్కుల సాధనకై బభివిష్యత్తు కార్యాచరణ ఉంటుందని తెలిపారు, ఈ కార్యాక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యానారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం. సుధాకర్గౌడ్, వడ్ల మంజుల, మండల సహాయ కార్యాదర్శి ఎం.డి, జలీల్, పార్టీ సినియర్ నాయకులు వెంకటయ్య, బాలమణి, రాములు నర్సింలు, వెంకటయ్య, పాండు తధితరులు పాల్గోన్నారు,

## ఆర్ఎస్ఎస్, భజరంగదళ్ నేతల ముందస్తు అరెస్ట్..విడుదల



పోలీసుల అదుపులో ఆర్ఎస్ఎస్, భజరంగ్దళ్ నాయకులు

**ఘట్కేసర్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** హిందూ దేవాలయాలపై జరుగుతున్న వరుసదాడులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్రెడ్డి అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ అమ్మవారి ఆలయం కూల్చివేతను ఖండిస్తూ హిందూసంఘాల ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం ఘట్కేసర్ పోలీసులు నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఘట్కేసర్ ఇన్స్పెక్టర్ ఎం.బాలస్వామి ఆధ్వర్యంలో ఎస్ఐలు, సిబ్బంది ఉదయమే నాయకుల ఇళ్లకు చేరుకొని అదుపులోకి తీసుకొని పోలీస్స్టేషన్కు తరలించారు. ఘట్కేసర్ భజరంగ్దళ్ వ్యవస్థాపకులు-బిజెపి మున్సిపల్ ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్-హిందూధర్మరక్షకుడు కెఎల్జి ప్రసాద్తో పాటు పలువురిని అరెస్ట్ చేయడాన్ని బిజెపి నాయకులు ఖండించి పోలీస్స్టేషన్కు చేరుకొని సంఘీభావం తెలిపారు. సాయంత్రం నాయకులను తమ సొంతపూచికత్తుపై పోలీసులు విడుదల చేశారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్రెడ్డి మాట్లాడుతూ హిందూ ఆలయాలకు రక్షణ లేకుండా పోయిందని దాడులపై ప్రశ్నిస్తే అరెస్ట్లతో ప్రభుత్వం భయపెడుతుందని హిందూ సంఘాల నాయకులు అరెస్టులు, నిర్బంధాలకు భయపడేదిలేదని స్పష్టం చేశారు. బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, రాష్ట్రకార్యవర్గసభ్యురాలు కొమ్మిడి శోభారాణి, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పోలు భాస్కర్గౌడ్, మాజీ వార్డుసభ్యులు బేలె సురేశ, మహిళా మోర్చ నాయకురాళ్లు మాధవి, చంద్రకళ, ఆకుల పద్మ, పడిగెం వీరేశం, మెంగ అరవింద్, కట్ట మధు సూధన్రెడ్డి తదితరులు ఉన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### ..సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డిజి సాయిలుగౌడ్



మూడుచింతలపల్లి కేశవరంలో సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డిజి సాయిలుగౌడ్, పాల్గొన్న సిపిఐ కార్యదర్శిలు టి.రాములుగౌడ్, నరేంద్రప్రసాద్ తదితరుల దృశ్యం

**శామీర్పేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**

జిల్లాలో జరుగనున్న సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, మహాసభల ఇన్చార్జి డిజి సాయిలుగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరంలో సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ కార్మికులకు, కర్షకులకు, పేదలకు అండగా ఉంటే ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. దేశ రాజకీయ చరిత్రలో ఎన్నో పార్టీలు ఆవిర్భవించి ఎన్నికల కమిషనర్ చేత గుర్తింపు రద్దు చేయబడినట్లు, సిపిఐ పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తుందన్నారు. జిల్లాలో జరుగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలకు భారీ సంఖ్యలో అన్ని వర్గాల వారు విచ్చేసి విజయవంతం చేయాలని డిజి సాయిలుగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్, శామీర్పేట మండల సిపిఐ కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్, అల్వాల్ మండల కార్యదర్శి బాబు, పార్టీ నాయకులు ఆగమయ్య, శ్రీనివాస్గౌడ్, రాజయ్యగౌడ్, ఏఐటియుసి నాయకులు చంద్రయ్య, రాజు, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ఫండ్ చెక్కు పంపిణీ



అలియాబాద్కు చెందిన బాధితులకు సిఎం రిలీఫ్ఫండ్ చెక్కును అందజేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, పాల్గొన్నతదితరుల దృశ్యం

**శామీర్పేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**

అలియాబాద్ గ్రామానికి చెందిన బాధితురాలు గూదె బాలమణికి సిఎం రిలీఫ్ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు కావటంతో కుటుంబసభ్యులకు చెక్కును మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి అందజేశారు. మంగళవారం శామీర్పేట మండలంలోని అలియాబాద్ గ్రామానికి చెందిన గూదె బాలమణికి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంరిలీఫ్ఫండ్ ఆర్థిక సహాయం 25,500 రూపాయలు మంజూరు కావటంతో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ పేదలు ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆసుపత్రి వైద్య ఖర్చుల కోసం సిఎం రిలీఫ్ఫండ్ ఉపయోగపడుతుందని ఆపదలో ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్రెడ్డి, సీనియర్ మండల నాయకులు వంగ వెంకట్రెడ్డి, తాళ్ల జగదీశ్వర్ గౌడ్, మేడి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి

### ..శామీర్పేట సిఐ శ్రీనాథ్




శామీర్పేటలో వినాయక మండపాల ఏర్పాటు, ఉత్సవాల ప్రశాంతతకు పీస్ సమావేశంలో మాట్లాడుతున్న శామీర్పేట సిఐ శ్రీనాథ్, పాల్గొన్న తదితరుల దృశ్యం

**శామీర్పేట, ఆగస్టు 12, ప్రభాతవార్త**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసే వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పని సరి తీసుకోవాలని శామీర్పేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ సూచించారు. మంగళవారం శామీర్పేట పోలీస్స్టేషన్లో వినాయక ఉత్సవాలకు సంబంధించి పలువురు యువకులకు, నాయకులకు, మాజీ ప్రజాప్రతినిధులతో పీస్సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనాథ్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా నిర్వహించాలని, పోలీసులు అనుమతి తప్పని సరి తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద విద్యుత్ స్థంభాలు, తీగలు వైర్లు లేకుండా చూసుకోవాలన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని యువత, భక్తులు భక్తి శ్రద్దలతో జరుపుకోవటం జరుగుతుందని, ఇబ్బందులు ఏర్పడకుండా ప్రశాంతంగ జరుపుకునేలా చూడాలన్నారు. ప్రశాంతవాతావరణంలో శాంతిభద్రతల మధ్య వినాయక ఉత్సవాలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు వినాయకులను ప్రతిష్టించే వారు మట్టి వినాయకులను ప్రతిష్టించాలని సూచించారు. వినాయకుల ఉత్సవాలకు పోలీసుల సహకారం ఉంటుందని, ఏమైనా ఇబ్బందులు ఉంటే మాత్రం శామీర్పేట సిఐని నేరుగా సంప్రదించవచ్చని, లేదా 100నెంబరుకు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు దశరథ, శశివర్దన్రెడ్డి, ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక నేత కెఎల్.మహేంద్రకు నివాళులు



కెఎల్.మహేంద్రకు నివాళులు అర్పిస్తున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు

**ఘట్కేసర్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక సంఘాల మాజీ అధ్యక్షులు-మాజీ ఏఐటీయూసి జాతీయ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ కెఎల్.మహేంద్ర 18వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. పోచారం మున్సిపల్ కొర్రెముల సుప్రభాత్టౌన్షిప్లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కెఎల్.మహేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్తో పాటు సభ్యులు కెఎల్.మహేంద్ర కార్మికలోకానికి అందించిన సేవలను కొనియాడారు. దేశంలోని ఏప్రభుత్వ రంగ సంస్థలో లేని విధంగా సింగరేణి కార్మికులకు లాభాల వాటా హక్కు సాధించిన గొప్పనాయకుడు కెఎల్.మహేంద్ర అని ఆయన చిరస్థాయిగా కార్మికుల హృదయాలలో నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, టి.శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రతాప్సింగ్, ఎండి.రఫీక్, మీరా ప్రసాద్, బాల్రెడ్డి, అరుల్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమంగళారం పాఠశాలతో మరువని గుర్తులు

**చేవెళ్ల ఆగస్టు 12,ప్రభాతవార్త**

మా ఊరి పాఠశాలతో ఎన్నో మరుపురాని గుర్తులు ఉన్నాయని, చిన్నతనం నుండి పుట్టి పెరిగి, ఆదే పాఠశాలలో విద్యాబుద్దులు నేర్చుకోని నేడు సమాజంలో గౌరవంగా తీర్చిదిద్దిన మా ఊరి పాఠశాల అంటే మాకేంతో మక్కువ ఉందని మొయినాబాద్ మున్సిపాలిటిలోని పెద్దమంగళారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, మంచి చేయడానికి వారికి తోచిన సహాయం చేయడానికి పెద్దమంగళారం జగ్జీవన్రామ్ సంఘం యువకులు ముందుకు వచ్చారు, మంగళవారం జగ్జీవన్రామ్ యూత్ అసోసియేషన్ తరుపున గ్రామంలోని ప్రైమరి పాఠశాలలో విద్యార్థి, విద్యార్థినీలకు 17,860 రూపాయల విలువగల హౌజ కంపెనీ సౌండ్ బాక్స్ మరియు మైకులను యూత్ తరుపున పాఠశాలకు బహుమతిగా అందజేశారు, పెద్దమంగళారం జగ్జీవనరామ్ యూత్ యువకుల పట్ల పాఠశాల ఉపాధ్యాయులు సంతోషిస్తు వారి పట్ల హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్డులు ఈ విదమైన ప్రోత్సాహాలను విద్యార్డులకు అందిస్తే, విద్యార్డులుకూడ వారిలో తెలియని ఒక ఉత్సహం సంతోషంతో పై చదువులకు, ఉన్నత శిఖరాలకు చేరి, తిరిగి మనం కూడ పాఠశాలకు ఏదైనా చేయాలని ఉద్దేశంతో ముందుకువెళ్తారని గుర్తుచేశారు, యూత్ సభ్యులకు ప్రత్యేకంగా కృతాజ్ఞతలు తెలిపారు, జగ్జీవన్ రామ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ మా ఊరి పాఠశాలతో ఎన్నో మరుపురాని గుర్తులు ఉన్నాయని గుర్తుచేస్తు, ప్రతి రోజు విద్యార్డులకు ప్రతిజ్ఞ, పాటల పోటీలు, ఇతర స్పీచ్లు మాట్లాడడానికి అనువుగా ఈ సౌండ్ బాక్స్లు ఉపయోగపడుతాయని వీటిని సరైన సమయాల్లో వాడుకోవాలన్నారు, అంతమాత్రమే కాకుండా పాఠశాలలో ఇతర ఏ అవసరాల్లో ఉన్న జగ్జీవన్రామ్ యూత్ శక్తికి మించి సహయ సహకారాలు అందజేస్తామన్నారు, విద్యార్డులు ఉన్నతంగా ఎదుగడానికి వారిని ప్రోత్సాహించడానికి ఎల్లాప్పుడు మేము ముందుంటామని తెలియజేశారు, ఈ కార్యాక్రమంలో యూత్ సభ్యులు అరుణ్, చెన్నయ్య, యాదగిరి, సురేష్, ప్రవీణ్, బాలకృష్ణ, శ్రీకాంత్, మిట్టు, ఉపేందర్, సింహాద్రి, మరియు స్కూల్ ప్రిన్సిపాల్, శోభారాణి, లక్ష్మి, బీబీహాజ్రా, అలివేలు, ఉమాదేవి, విద్యార్డులు తధితరులు పాల్గోన్నారు,

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్రెడ్డి

**ధారూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ధారూర్ మండల పరిధిలోని రుద్రారం, రాంపూర్ తండా, గట్టేపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్రెడ్డి ప్రభుత్వం ప్రజల ను మోసం చేసిందని విమర్శించారు. రుణమాఫీ, రైతు భరోసా అమలులో ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు చూస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, రాములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్, సీత గారి లక్ష్మయ్య, సీనియర్ నాయకులు చంద్రమౌళి, మాజీ కోఆప్షన్ హఫీజ్, మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ సర్పంచులు పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించని రాస్పు బెర్రీ వెంచర్

### -పోలీస్ స్టేషన్ను ఆశ్రయించిన బాధితుడు

### -కనిపించకుండా పోయిన వెంచర్ ఓనర్

**నందిగామ ఆగస్టు 12 ప్రభాతవార్త**

నందిగామ మండలంలోని పిట్టలగూడ గ్రామంలో రాస్పు బెర్రీ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్ నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్వేనెంబర్ 628 లో సుమారు 6 ఎకరాల్లో వెంచర్ ఏర్పాటుచేసిన సుధాకర్ రాజు గ్రామపంచాయతీలో ఎలాంటి అనుమతి లేకుండా, అధికారులను సంప్రదించకుండ, కనీసం 10 శాతం భూమిని చూపకుండా ప్లాట్లు నిర్వహించారని పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి వాపోయారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తులు ఇండ్లు కట్టుకోవాలన్న భారీ రుసుం చెల్లించాల్సి వస్తుందని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఈ వెంచర్ పక్కనే తనకు ఎకరం 10 గుంటలు భూమి ఉందని, ఆ భూమిని కాజెయాలని చూస్తున్నారని భూమి కొనుగోలు చేసిన గంగిశెట్టి రాజు ఇటీవలే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సివిల్ మ్యాటర్ కాబట్టి పరిశీలనలో ఉన్నదని సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఈ వ్యవహారం రోజురోజుకు మలుపులు తిరుగుతుంది. పచ్చని పల్లెల్లో చిచ్చురేపిన ట్రాస్కొ బెర్రీ వెంచర్ నిర్వాహకులు కనిపించకుండా పోయారని బాధితులు లబోదిబోమంటున్నారు. వెంచర్ ఓనర్ అదృశ్యం కావడంతో ఈ వివాద వెంచర్లో ఎవరు బలవుతారోనని సర్వత్ర చర్చనీయాంశమ్మైంది.

## ఆరుట్ల సెక్రటరీకి షోకాజ్ నోటీసు జారి

**మంచాల ఆగస్టు 12 ప్రభాతవార్త :**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నివాస అనుమతులతో రిసార్ట్ నిర్మాణంపై పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ కి జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి షోకాజ్ నోటీసు జారి అయ్యాయి. పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధంగా విధులు నిర్వహించాడని కలెక్టర్ కి ఫిర్యాదు అందడంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు డిఎల్పిఓ గత నెలలో అట్టి రిసార్ట్ ని పర్యవేక్షించారు. ఆయనపై షోకాజ్ నోటీసు మంజూరు చేసామని డిపిఓ కార్యాలయం ఓ ప్రకటనలు తెలిపారు.

## రైతు శాస్త్రవేత్తల సమక్షంలో సమావేశం

**మంచాల ఆగస్టు 12 ప్రభాతవార్త :**

రైతుల కోసం మంగళవారం మంచాల రైతు వేదికలో సుఖరక్షక్ ఏ ఐ కన్సల్టేషన్ వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సదస్సు దేశంలోనే మొదటిది అని ఇంటర్నేషనల్ వాటర్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధి గిరిరాజ్ అమర్ నాథ్ తెలిపారు. సుఖరక్షక్ ఏ ఐ పేరుతో యాప్ అభివృద్ధి చేస్తున్నామని అందులో భాగంగానే రైతుల సలహాలు సూచనలకై మంచాలలో సమావేశమయ్యామని రైతుల నుండి విలువైన సలహాలు సూచనలు పొందామని శాస్త్రవేత్త , సైంటిస్ట్ డాక్టర్ చంద్రకాంత్ తెలిపారు. ఈ యాప్ రైతుల నేస్తం అని అన్నారు. ఈ యాప్ తో రాబోయే వర్షాలను ముందే తెలుసుకోవచ్చని చెప్పారు. దాదాపు 100 మంది రైతులు పాల్గొన్నారని , ఈ సమావేశం మంచి అనుభవాన్ని ఇచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ మరియు ఇంటర్నేషనల్ వాటర్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ క్రిషి విజ్ఞాన్ కేంద్రంల సహకారంతో, మరియు, సైన్స్ ప్రోగ్రామ్ మద్దతుతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు మంచాల క్లస్టర్ శ్రీలత, ఏఈఓ లింగస్వామి, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట ఆగస్టు 12 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని బొదునం పల్లి గ్రామంలో దోమ మానెమ్మ అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ వార్డు సభ్యులు ఎదిరే నాగేశ్వర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి మనో దయ్యాన్ని అందించి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గొప్ప మనసుతో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన నాగేశ్వర్ ను మృతురాలి కుటుంబ సభ్యు లు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తర్ర బాలకిష్టి, మాజీ సర్పంచ్ ఎదిరే వెంకటయ్య, పిప్ప ళ్ళ అశోక్, ఎదిరే మల్లయ్య, చాకలి నరసింహ, ఎదిరే వెంకటేష్, బాయిగడ్డ మహేష్, ఎదిరే శ్రీకాంత్, దోమ యాదయ్య, విజయ్, నరేష్, మల్లేష్, మురళి, మహేష్, మనీష్, చామంతి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి

**పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**పరిగి ఆగస్టు 12 ప్రభాతవార్త**
పరిగి పట్టణంలోని ప్రజా భవన్ కార్యాలయంలో మంగళవారం పరిగి ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలు, సరఫరాలపై అన్ని మండలాల విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా వివిధ మండలాల్లోని గ్రామాల ప్రజలు వారిసమస్యలను లిఖితపూర్వకంగా ఎమ్మెల్యేకు అందజేశారు. వాటిని పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతులు, ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే టి.ఆర్.ఆర్.అధికారులను ఆదేశించారు.. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతు భీమాకు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

**- షాద్‌నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి**



రైతు భీమా ధరఖాస్తులు స్వీకరిస్తున్న ఏడీఏ రమాదవి, అధికారులు.

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :**
రైతు భీమా ధరఖాస్తుకు గడువు నేటితో ముగిసిపోతుందని, ఇప్పటి వరకు ధరఖాస్తు చేసుకోని రైతులు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని షాద్‌నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని మంగళవారం ఆమె సందర్శించి రైతు భీమా నమోదు ప్రక్రియను పర్యావేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉన్న రైతులు వెంటనే రైతు భీమాకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ ఆధార్‌కార్డు, నామినీ ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్, ధరఖాస్తు ఫారమ్‌తో సంబంధిత వ్యవసాయ అధికారి కార్యాలయం, రైతు వేదిక లేదా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రైతు భీమాకు నమోదైన రైతులు అకాలంలో మరణిస్తే, నామినికి ఎల్ఐసీ ద్వారా రూ. 5లక్షల భీమా వస్తుందని, ఈ భీమాకు కావాల్సిన ప్రిమియాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ఆమె వెల్లడించారు. అర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇంతకు ముందు రైతు భీమా నమోదైన రైతులు మళ్లీ ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా పరంగా బిసిల రిజర్వేషన్లు కల్పించాలి

**దౌల్తాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
బిసిల జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పించి ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని బీసీ సంఘం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు మన్నె బస్వరాజ్ అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జనాభా ప్రకారం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ పదవులనుగాని, వచ్చె స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీల జనాభా పరంగా రిజర్వేషన్లు కెటాయించాలని అన్నారు. రానున్న రోజుల్లో బీసీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం..



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న నాయకులు

**దుద్యాల్, ఆగష్టు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్టుపల్లి తండాకు చెందిన చవాన్ విఠల్ నాయక్ అనే వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ వేణుగోపాల్ లు అందజేశారు. విఠల్ నాయక్ కు రూ.50 వేలు చెక్కు ను నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి ఆదేశా నుసారం పంపిణీ చేసిన ట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆర్థిక స్తోమత లేని బాధితు ల వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖాజ, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదిక్ వైద్యులుగా సుశీల్ కుమార్..

**దుద్యాల్, ఆగష్టు 12, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి వైద్యుడిగా డాక్టర్ సుశీల్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన పలు చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు వంటి వివిధ రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలకు ఆసుపత్రిలో చికిత్సలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ప్రజలు ఆయుర్వేదిక్ వైద్య సేవల ఎ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బాలరాజ్ గౌడ్ జీవితం ఆదర్శం కావాలి

**రంగారెడ్డి అర్బన్, ఆగష్టు 12, ప్రభాతవార్త :**
మై మోడల్ విలేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు బాలరాజ్ గౌడ్ జీవితం పలువురికి ఆదర్శం కావాలని శృతిలయ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్ అన్నారు. ఆయన 65వ జయంతి సందర్భంగా జిల్లాలోని ఇబ్రహీంపట్నం మహేశ్వ రం తుక్కుగూడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ మై విలేజ్ ఫౌండేషన్ ద్వారా కీర్తిశేషులు బాలరాజ్ గౌడ్ గ్రామాలలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్య ఇస్తూ అభివృద్ధికి పాటు పడ్డ వ్యక్తి బాలరాజు గౌడ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల విద్యాధికారి కస్నా నాయక్, ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, భాస్కర్‌రెడ్డి, లావణ్య, కలం ఫౌండేషన్ అధ్యక్షులు బుచ్చయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాట్స్ పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

# చౌదర్‌పల్లిలో కోటి రూపాయల పొదుపు సంఘం డబ్బులు స్వాహా

## - భ్రష్టు పడుతున్న పొదుపు సంఘాలు

**యాచారం, ఆగస్టు 11, ప్రభాతవార్త..**
ప్రభుత్వాలు మహిళా సాధికారత కోసం మహిళా సమైక్య ఏర్పాటు చేసి రుణాలు అందించి మహిళ సామూహిక అభ్యున్నతి కోసం మహిళా సంక్షేమం కోసం నిధులు మంజూరు చేస్తారు. కానీ నేడు గత కొంత కాలంగా మహిళా సమైక్య పొదుపు సంఘాలలో కోట్ల రూపాయలు పొదుపు సంఘం కమిటీ సభ్యులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్న వారిపై చర్యలు చేపట్టకపోవడం బాధాకరమంటున్నారు. యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో మహిళా సంఘం పొదుపు ఖాతాల బుక్ కీపర్ సంఘం అధ్యక్షురాలు కమిటీ సభ్యులు కొందరు గత కొంతకాలంగా సుమారు కోటి రూపాయల నిధులను రుణాలు బ్యాంకులో జమ చేయకుండా సొంత ఖర్చుల కోసం వాడుకున్నారని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. మంగళవారం యాచారం ఎస్బిఐ బ్యాంకు ఎదుట సాగర్ రహదారిపై బాధితులు మహిళా సంఘాల సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కోట్ల రూపాయలు ఖాతాలలో జమ చేయకుండా సొంతంగా వాడుకున్నారని బ్యాంకు అధికారుల ప్రమేయం ఉందని వారిపై చర్యలు తీసుకోవాలని రెండు గంటలపాటు సాగర్ రహదారిపై రాస్తారోకోచ్చేసి ధర్నా నిర్వహించారు. బ్యాంకు సెక్యూరిటీ ఆఫీసర్ అక్కడ చేరుకొని సర్ది చెప్పారు అయినా ఆందోళన విరమించలేదు. నిరుపేదల మహిళా సంఘాల పొదుపు డబ్బులను వాడుకొని కోట్ల రూపాయలను దుర్వినియోగిస్తున్న వారిపై పోలీసులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యం చేయడం బాధాకరమంటున్నారు. గతంలో మల్కిస్గూడ గ్రామంలో కోటి రూపాయల డబ్బులు దుర్వినియోగం అయిన విషయం అందరికీ తెలిసిందే. ప్రభుత్వం లక్ష్యం మహిళలు అందరు సాధికారితతో ముందుకు సాగాలని అభివృద్ధి చెందాలని మహిళా సమ్మెకు ఏర్పాటు చేసి పొదుపు సంఘాల ద్వారా వారికి రుణాలు అందించి వ్యాపారం చేసుకోవాలని సూచన చేస్తుంటే మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలు, బుక్ కీపర్లు ఆయా గ్రామాలలో తమకు ఇష్టం వచ్చినట్లు డబ్బులు రుణాలు తీసుకొని సభ్యులకు ఇవ్వకుండా ఎన్నో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక నేరాలపై కఠినమైన శిక్షలు విధించాలని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకపోవడంతో రోజుకో గ్రామంలో బట్టబయలైతుందని నిర్లక్ష్యం వహిస్తే మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు కుంటుపడతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులు వారిపై పీడియాట్ పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నేడు మహిళలు పొదుపు సంఘాలలో చేరాలంటేనే ఎంతో ఇబ్బందిగా ఉందని, అన్నీ తెలిసిన ఎవ్వరు ఏం చేయలేకపోతున్నారు అందులో సంబంధిత శాఖల అధికారుల ప్రమేయం ముందుంటుందని న్యాయ మైన చర్యలు తీసుకొని పేద ప్రజలకు అండగా నిలవాలని కోరుతున్నారు.



యాచారం ఎస్బిఐ బ్యాంక్ ముందు ఆందోళన వ్యక్తం చేస్తున్న బాధితులు

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి : శైలజ హరినాథ్

**మేడ్చల్, ఆగస్టు 12. ప్రభాతవార్త :**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులను ఎప్పటికీ మర్చిపోకూడదని, వారి ఆశయాలను కొనసాగించి దేశాభివృద్ధికి కృషి చేయాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ పిలుపునిచ్చారు. బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్, రాయిలాపూర్ గ్రామంలోని అంబేద్కర్, సుభాస్ చంద్రబోస్ విగ్రహాలకు శుభ్రపరిచి పూలమాలలతో అలంకరించారు. అనంతరం దేశభక్తిని చాటుతూ దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యాన్ని సాధించడానికి పోరాడిన సమర యోధుల త్యాగాలను స్మరిస్తూ, వారి కృషి ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛాయుతమైన జీవితాన్ని అనుభవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజలలో జాతీయ భావాన్ని, దేశభక్తిని పెంపొందించే దిశగా సాగాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మున్సిపల్ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్, నాయకులు విష్ణు మూర్తి, బొక్క సురేందర్ రెడ్డి, డి. సాయి కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు చిర్ల సత్యనారాయణ, మహిళా నాయకులు తోట అనిత, శోభారాణి, పుష్ప మల్లారెడ్డి, బీజేపీ నాయకులు వంశీధర్ రెడ్డి, రాఘవ రెడ్డి, అవినాష్ చారి, అనిల్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గౌలికర్ మహేష్, శ్రీపాల్ రెడ్డి, కేశవా రెడ్డి, కానుగంటి భరత్, నరేందర్ పాల్గొన్నారు.



మేడ్చల్ మున్సిపల్ పరిధిలోరి రాయిలాపూర్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు సమర్పిస్తున్న నాయకులు

# ప్రజలులేని ప్రజాభిప్రాయ సేకరణ

## -అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత
## -సమావేశానికి హాజరుకాని గ్రామస్తులు

**పూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :**
పూడూరు మండలం పరిధిలోని మీర్జాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 17లో మెస్సర్ సుందర్ సింథటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం అద్వర్యంలో నూతనంగా రెసిన్ తయారీ పరిశ్రమను నెలకొల్పేందుకు మంగళవారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకోసం ప్రభుత్వ యంత్రాంగం సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇట్టి ప్రజాభిప్రాయ సేకరణకు వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, తహశీల్దారు భరత్‌కుమార్‌గౌడ్ వెళుతుండగా మార్గమధ్యలో మీర్జాపూర్ గ్రామస్తులు సంబంధిత అధికారులను కలిసి కాలుష్యంతో ప్రజలు, పశువులకు హానిచేసే పరిశ్రమలు మాకొద్దంటూ ఆందోలన వ్యక్తంచేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం గత మేనెల 22వతేదీన ఇదే పరిశ్రమను ఇక్కడే నెలకొల్పేందుకు ప్రజాభిప్రాయ సేకరణను ఏర్పాటు చేస్తే ఆందోళన చేయడంతో విరమించుకున్నారని, ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు హాజరు కాబోమని అధికారులకు తెగేసిచెప్పారు. దీంతో అధికారులు స్పందిస్తూ మీ అభిప్రాయాలను మినిట్స్‌లో ఉంచుతామని చెప్పి సమావేశానికి వెళ్లారు. ఇదిలా ఉండగా పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశానికి ముగ్గురు, నల్గురు రైతులు మినహా మిగతా గ్రామస్తులు ఎవ్వరు కూడా హాజరు కారన్న సమాచారాన్ని తెలుసుకున్న కంపెనీ యాజమాన్యం ఎలాంటి ఆందోళనలకు తావులేకుండా ముందు జాగ్రత్తగా డిఎస్‌పి అద్వర్యంలో సుమారు వందమంది పోలీసుల భద్రతల మధ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి మీర్జాపూర్ గ్రామస్తులు హాజరు కాకపోవడంతో సుమారు వందమందివరకు ఎన్‌జిఓల రూపంలో ఇతర ప్రాంతాలనుండి కూలీ మనుషులను పోగుచేసిందని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల జనరల్ మేనేజర్ మహేష్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పూడూరు మండలం మీర్జాపూర్ మెస్సెర్ సుందర్ సింథటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణకు నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తదితరులు

## దివ్యాంగుల సంఘాలను ఏర్పాటు చేయండి

**జిల్లా డిఆర్డిఏ డిపిఎం ఫార్మ్ నరసింహులు**



మహిళా సమాఖ్య కార్యాలయంలో మాట్లాడుతున్న జిల్లా డిఆర్‌డిఏ డిపిఎం ఫార్మ్ నరసింహులు

**నందిగామ ఆగస్టు 13 ప్రభాతవార్త**
నందిగామ మండలంలోకొత్త వృద్ధ మహిళా సంఘాలు, దివ్యాంగుల సంఘాలు ఏర్పాటు చేయాలని జిల్లా డిఆర్డిఏ డిపిఎం ఫార్మ్ నర్సింలు అన్నారు. మంగళవారం నందిగామ మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవనంలో గ్రామ సంఘ అధ్యక్షురాలకు, గ్రామ సంఘం సహాయ కురాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహంతో 60 సంవత్సరాలు వయసు పైబడిన మహిళలతో కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో విభిన్న ప్రతిభావంతులను గుర్తించి దివ్యాంగుల సంఘం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఏపీఎం భగవంతు, సమాఖ్య అధ్యక్షురాలు అమృత, అరుంధ, భాగ్య, సీసీలు రజని, అనురాధ, యాదయ్య, వివో ఏలు సమాఖ్య అకౌంటెంట్ పుష్ప, ఆపరేటర్ అమర్ తదితరులున్నారు.

## బిజెపి, విహెచ్‌పి నాయకుల అరెస్టు

**వికారాబాద్, ఆగష్టు 12, ప్రభాతవార్త :** పెద్దమ్మ తల్లి ఆలయ ఘటనపై విశ్వహిందూ పరిషత్, బిజెపి నాయకులు కుంకుమార్చన కార్యక్రమానికి బయలుదేరేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న వికారాబాద్ పట్టణ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల కూల్చిన బంజారాహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్లడానికి సిద్ధమైన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు ప్రశాంత్, భారతీయ జనతా పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు శిరీష, యువమోర్చా నాయకుడు సాయిని మంగళవారం వికారాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టుల ఎ విశ్వహిందూ పరిషత్, బిజెపి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ, దేవాలయాలు కూల్చివేయడం హిందూ మనోభావాలపై నేరుగా దాడి చేయడమేనని అన్నారు. ప్రజల విశ్వాసానికి ప్రతీకలైన దేవాలయాల ఎ కాపాడటం ప్రభు త్వ ధర్మమని గుర్తు చేశారు. దేవాలయాల ధ్వంసంపై ప్రభుత్వం వెంట నే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ సమాజం ఆగ్రహా న్ని తక్కువ అంచనా వేయొద్దని హెచ్చరించారు. విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్తంగా ఇలాంటి ఘటనల జరిగితే వ్యతిరేకంగా ఉద్యమం చేపడు తుందని తెలిపారు. మతపరమైన కార్యక్రమాల ఎ అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఇకపై దేవాలయాలపై దాడులు జరిగితే తీవ్ర పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై హిందూ సమాజం ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.

# బిజెపితోనే అభివృద్ధి

**మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం**



మద్దూరులో బూత్ లెవెల్ కమిటీ సభ్యులతో సమావేశమైన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

**షాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
బిజెపితోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు కేఎస్ రత్నం అన్నారు. షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడ, కేశవ గూడ, మద్దూర్ గ్రామాల్లో మంగళవారం బూత్ లెవెల్ కమిటీల ఏర్పాటు, నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుంభకోణాలు, అవినీతి, మత ఘర్షణలు లేకుండా, అన్ని రంగాల్లో దేశాన్ని అభివృద్ధి పదంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్య పర్చాల్సిన అవసరం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉందన్నారు. రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలుపొందేలా బూత్ లెవెల్ కమిటీలు రూపకల్పన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రభాకర్ రెడ్డి, ఆయా గ్రామాల కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, మహేందర్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల ఏర్పాటు శిక్షణ సమావేశం

**మంచాల ఆగస్టు 12 ప్రభాతవార్త**
మంగళవారం మంచాల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 52 గ్రామ సంఘాల అధ్యక్షురాల , వీవోఏ లతో సామాజిక చేకూర్పు, నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, విభిన్న ప్రతిభ వంతుల సంఘాలు, కిషోర సంఘాల ఏర్పాటు పైన శిక్షణ నిర్వహించారు. అదే విధంగా సెర్ప్ చేపడుతున్న అన్ని రకాల రిపోర్ట్, ఆర్థిక పరమైన లావాదేవీల గురించి మాట్లాడారు. ఈ శిక్షణ కి మంచాల మండలం ఎంపీడీఓ బాలశంకర్ , డీపీఎం ఐబీ యాదయ్య, మంచాల మండలం ఏపీఎం శేఖర్, మండల పాలక వర్గం అధ్యక్షురాలు లత, కార్యదర్శి అనిత, కోశాధికారి హేమ, సీసీ లు, వీవోఏ , గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి



రైతు భీమా ధరఖాస్తులు స్వీకరిస్తున్న ఎడిఎ

**దుద్యాల్ ఆగష్టు 12, ప్రభాతవార్త:**
భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పోలేపల్లి రైతు వేదికలో రైతుల నుండి భీమా కు సంబంధించిన దరఖాస్తులు మండల వ్యవసాయ అధికారి నాగరాజు తో కలిసి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఒక గుంట భూమి కలిగిన రైతులకు కూడా రైతు బీమా పథకం వర్తిస్తుందని అన్నారు. రైతు భీమాకు దరఖాస్తు చేసుకునే రైతులు ఆగష్టు 14 1966 నుండి, 14 ఆగష్టు 2007 మధ్యలో జన్మించిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకుగా ను ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకం, బ్యాంకు అకౌంట్ పుస్తకం, నామిని ఆధార్ కార్డుతో స్థానిక ఏఈవో లను సంప్రదించాలని సూచించారు. అలాగే మండలంలో ఉన్న పలు ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మాణికేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభ..



ముదిరాజ్ సభలో పాల్గొన్న దుద్యాల మండల నాయకులు

**దుద్యాల్, ఆగష్టు 12, ప్రభాతవార్త:**
తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభ హైదరాబాద్ కండ్లకోయలో నిర్వహించినట్లు మండల ముదిరాజ్ నాయకుడు మడిగే శ్రీనివాస్ తెలిపారు. ముదిరాజులు బిసి-డి నుండి ఏ లోకి మార్చుట, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ఆయా పార్టీలు ప్రాధాన్యమిచ్చుట తదితర హక్కుల కొరకు, దాదాపు తెలంగాణ రాష్ట్రంలో 40 సంఘాలు, ఒకే త్రాటిపై తెచ్చి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చుట కొరకు సభను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా నీలం మధు ముదిరాజ్, జగన్ ముదిరాజ్‌లు హాజరైనట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర 119 నియోజకవర్గాల ముదిరాజ్ ముఖ్య నాయకులు కొడంగల్ నియోజకవర్గం ఎండి, మడిగె శీ ముదిరాజ్, బొంబాయి రాములు ముదిరాజ్, చంద్రబాబు ముదిరాజ్, శివరాజ్ ముదిరాజ్, కూర వెంకటయ్య ముదిరాజ్, హకీంపేట్ వెంకటయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సదస్సును విజయవంతం చేయాలి



మేడ్చల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 12. ప్రభాతవార్త :** ఘట్‌కేసర్‌లో నేడు నిర్వహించినున్న వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, చేయూత పించినిదారుల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జ్ తిప్పారం లక్ష్మణ్ మాదిగ కోరాడు. మేడ్చల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఘట్కేసర్ మండలంలోని బ్రూక్ బాండ్ స్కూల్‌లో నేడు సాయంత్రం 3 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని తెలిపారు. వికలాంగులకు రూ. 6 వేలు, వితంతువులకు, చేయూత పింఛనుదారులకు రూ. 4 వేలు పెంచాలని జరుగుతున్న సదస్సును విజయవంతము చేయడానికి మేడ్చల్ మండల పరిధిలోని పింఛనిదారులు, పించన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు సదస్సుకు తరలివెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఎస్పి అధ్యక్షుడు కేశపాగ రామచందర్ మాదిగ, మేడ్చల్ మండల ఇన్చార్జి డబిల్ పురం పరశురాం మాదిగ, కో ఇంచార్జ్ జేడిపల్లి శివకుమార్, జిల్లా ఎం ఎస్ పి ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి బాల నరసింహ మాదిగ, గడ్డం రాజ్ కుమార్ మాదిగ, ఎర్ర బాలకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుంది : బిజెపి



**కేశంపేట ఆగస్టు 12 ప్రభాతవార్త**
అక్రమ అరెస్టులతో హిందువుల మనోభావాలను తెబ్బటిసేందుకు కుట్రపాన్నుతున్నారని, బి ర్ స్ అడుగు జాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు బిజెపి కేశంపేట మండల నాయకులు. మంగళవారం హైదరాబాద్ లోని బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి ఆలయ పరిరక్షణ కోసం కార్యాచరణ రూపొందించారు. ఈనెల 12 వ తేదీ సామూహిక లలితాసహస్రనామ పారాయణం మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పెద్దమ్మ తల్లి దేవాలయం దగ్గరకు బయలుదేరినటువంటి మండల నాయకులను అరెస్టు చేసిన పోలీసులు. ఆత్మీయ హిందూబంధువులకు మరియు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని కోరుకుంటున్నాం. ఈ అరెస్ట్ అయిన నాయకులు ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుల నరసింహ యాదవ్ గారు, స్థానిక సంస్థల ఎన్నికల మండల కన్వీనర్ కంచుకోట మహేష్ గారు, సంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి గారు, మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి గారు, సీనియర్ నాయకులు దాసరి యాదయ్య, కోటి, మహేష్, సురేష్, మల్లేష్, మహేష్ లు పలు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల ఉన్నతికి అందరూ సహకరించాలి

**షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్**



విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిల్, పలకలను అందజేసిన ఎంఈఓ, సంస్థ నాయకులు, తదితరులు.

**షాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల ఉన్నతికి అందరూ సహకరించాలని షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జాతీయ మానవహక్కుల, నేర నియంత్రణ సంస్థ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ బ్యాగులు, వాటర్ బాటిల్లు, పలకలను మంగళవారం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతుల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. విద్యార్థుల ఉన్నతి కోసం జాతీయ మానవ హక్కుల, నేర నియంత్రణ సంస్థ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలపేతానికి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్, ఉపాధ్యాయులు లోక్య నాయక్, సందీప్ గౌడ్, పాఠశాల మేనేజింగ్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.